## నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం షెడ్యూల్ మార్పు

**ఈ నెల 20వ తేదీ నుంచి 27 వరకు నిర్వాహణ**

**మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాధస్వామి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం ఈ నెల 12వ తేదీ నుంచి 19వరకు బదులుగా ఈ నెల 20వ తేదీ నుంచి 27వరకు జిల్లాలో నిర్వహించటానికి ప్రభుత్వం షెడ్యూల్‌ను మార్పు చేసిందని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి పేర్కొన్నారు. శనివారం ఆయన పేర్కొంటూ ఈ నెల 20నుంచి 27వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగ జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిని రీషెడ్యూల్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు. 1సంవత్సరం నుంచి 19సంవత్సరాలలోపు ఆ మధ్య వయస్సు గల పిల్లలందరికి నులిపురుగుల నివారణ మందులు వేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని అందరు జయప్రదం చేయాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఈ నెల 13న కలెక్టరేట్‌లో జాబ్‌మేళా : నిర్మల

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** ఈ నెల 13వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా జరుగుతుందని నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎంవై నిర్మల కోరారు. శనివారం ఆమె పేర్కొంటూ ఈ నెల 13న మంగళవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు జాబ్‌మేళా కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జరుగుతుందన్నారు. కార్స్‌వన్ గ్లోబల్ సొలుషన్స్ అమీర్‌పేట్ హైదరాబాద్ కంపెనీ వారు వివిధ పోస్టులను భర్తీ చేయటానికి కంపెనీ హెచ్‌ఆర్ లు,ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని అన్నారు. జాబ్ పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి. బిపిఓ సర్వీసెస్, ఇన్‌టో సిఎస్‌ఇ, కస్టమర్ సర్వీస్ ఎక్జిక్యూటీవ్ పోస్టులకు ఇంటర్, డిగ్రీ విద్యార్హత ఉన్న వారు ధరఖాస్తులు చేసుకోవచ్చని, వేతనం 12వేల రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు. అర్హత ఆసక్తి గల యువతీ, యువకులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్‌ఐసి.జిఓవి.ఇన్ పోర్టల్‌లో రిజిష్టర్ చేసుకుని హాజరు కావాలని కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులతో ఇంటర్వ్యూలు జరుగుతాయని అన్నారు. ఇతర వివరాలకు 7386809422 ఫోన్‌లో సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

## సిసి రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలి

**కలెక్టర్ నారాయణ రెడ్డి**

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలోని అన్ని గ్రామాలలో కేటాయించిన సిసి రోడ్డు పనులను త్వరగా ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఎన్ఆర్ఇజిఎస్ సిసి రోడ్డు నిర్మాణం,మహాలక్ష్మి పథకం కింద ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన,ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై శనివారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో కేటాయించబడిన సిసి రోడ్ల పనులను వెంటనే ప్రారంభించి ఫిబ్రవరి15 వరకు పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.జడ్పి సీఈఓ,డిఆర్‌డిఓ డిపిఓ,పంచాయతీ రాజ్,ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అందించనున్న నేపథ్యంలో ప్రజాపాలన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలన్నారు.తప్పుగా ఉన్న గ్యాస్ ఏజెన్సీ పేరు,కన్స్యూమర్ నెంబరు,రేషన్ కార్డు నెంబర్ లాంటి వివరాలను ఆన్‌లైన్‌లో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఈరోజు సాయంత్రం వరకు పొందుపరచాలని సూచించారు.

## ఈవీఎంల కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



ఈవీఎంలను సందర్శిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** బియు,వీవీ ప్యాట్లు ,సియూ,మొదటి స్థాయి పరిశీలన క్షుణ్ణంగా చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఈవీఎంల గిడ్డంగిని సందర్శించి బియే,వీవీ ప్యాట్లు ,సియూల మొదటి స్థాయి పరిశీలనను తనిఖీ చేస్తూ వివిధ విషయాలను కలెక్టర్ ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....గత ఆరు రోజులుగా ఈవీఎంల మొదటి పరిశీలనలో భాగంగా ఇప్పటికి బీయులు 45శాతం,వివి ప్యాట్స్ 50శాతం,సియులకు 60శాతం ఎఫ్ఎల్‌సి పూర్తి అయ్యిందన్నారు.మిగతావి నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేసేందుకు ఈసిఐఎల్‌కు చెందిన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్‌తో పాటు ఆర్డివో విజయ్ కుమారి,మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## 14న సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు మరో అవకాశం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఉమ్మడి రంగారెడ్డి ,మేడ్చల్ ,వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ,ప్రైవేట్ కళాశాలలో డిఈఈసెట్ 2023-25 రెండు సంవత్సరం కోర్సులో చేరడానికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొరకు హాజరు కాని వారికి ఈనెల 14న మరోసారి అవకాశం కల్పించడం జరుగుతుందని డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామాచారి ఒ ప్రకటనలో తెలిపారు.డైట్ కాలేజీ వికారాబాద్‌లో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయబడునని ఈనెల 15 నుంచి 17 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని ,22వ తేదిన సీట్లు కేటాయిస్తారని తెలిపారు.23వ తేది నుంచి 26వ తేది వరకు ఫీజు చెల్లించి,అలాట్మెంట్ లెటర్‌తో సీటు అలాట్ అయిన కళాశాలలో ఒరిజినల్ ధృవపత్రాలను కళాశాలలో సమర్పించి 28లోగా రిపోర్ట్ చేయాలని రామచారి,ప్రిన్సిపాల్ గవర్నమెంట్ డైట్ రంగారెడ్డి జిల్లా వికారాబాద్ తెలిపారు.

## పది రూపాయల గుట్కా కోసం ప్రాణం తీసిన దుండగులు

**శంషాబాద్ ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** పది రూపాయల గుట్కా ప్యాకెట్ వివాదం ఓ నిండు ప్రాణాన్ని బలైయింది.ఈ సంఘటన సైబారాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధిలోని శంషాబాద్ ఆర్‌జిఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.శుక్రశారం రాత్రి జరిగిన వివరాలను ఆర్‌జిఐ ఇన్స్‌పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం....నేపాల్ ప్రాంతానికి చెందిన విజయ్ బహదూర్ (50) గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలోని లియో లామినేట్స్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఇటీవల బీహార్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు అతనికి పరిచయమయ్యాడు.వారికి వంట పాత్రలు లేకపోవడంతో అతని దగ్గర ఉన్న వంట పాత్రలను ఇచ్చాడు.ఆ ఇద్దరు వ్యక్తులు తిరిగి తమ గ్రామానికి వెళ్లిపోవడానికి సమయాతమవుతూ అతని వంట పాత్రలను తిరిగి ఇవ్వడానికి వచ్చారు.

ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న వారు అతనికి వంట పాత్రలను తిరిగి ఇచ్చిన తర్వాత పది రూపాయల విలువ చేసే గుట్కా విషయమై కంపెనీ సెక్యూరిటీ గార్డు నిత్యానందంతో మృతుడు విజయ్ బహదూర్‌కు మద్య వాగ్వాదం చోటుచేసుకుంది.సమీపంలో కూరగాయలు కోస్తున్న మరో ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది చోటు,గోల్ అనేవారు అందులో జోక్యం చేసుకున్నారు.చోటు అనే వ్యక్తి తన చేతిలో ఉన్న కూరగాయలు కోసే కత్తితో విజ య్ బహదూర్‌పై దాడి చేశాడు.తీవ్ర రక్తస్రావం కావడంతో అతడు మృతి చెందాడు. దీనితో నిందితులు పరారయ్యారు. శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తూంకుంట మున్సిపాల్టీలో రసవత్తర రాజకీయం..?

**వేరువేరు క్యాంపుల్లో కౌన్సిలర్లు**
**చైర్మన్, వైస్‌చైర్మన్ పదవుల కోసం ఇద్దరి ఆశలు..?**
**స్వంత బిఆర్ఎస్ పార్టీలోనే కుంపటి, గ్రూపులు రెబల్స్..?**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీలో రసరవత్తరంగ రాజకీయం కొనసాగుతుంది. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీకి చెందిన కౌన్సిలర్లు అంతా క్యాంపులకు తరలివెళ్లారు. ఓ ఇద్దరు ముగ్గురు మినహా మిగతా కౌన్సిలర్లు అంతా క్యాంపులకు వేరువేరుగా రెండు గ్రూపులుగ తరలివెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు(బిఆర్ఎస్)పై, వైస్‌చైర్మన్ పి.వాణి వీరారెడ్డి (బిఆర్ఎస్) లపై అవిశ్వాసం కోసం మున్సిపాల్టీలో ఉన్న 16మందిలో 11మంది కౌన్సిలర్లు ముందుగా జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసం కోసం బిఆర్ఎస్ వారు, కాంగ్రెస్ వారు సంతకాలు చేసి పత్రాలు అందజేయటంతో ఈ నెల 22న కౌన్సిలర్ల సంతకాల పరిశీలనకు కలెక్టర్ తేదీ ఖరారు చేశారు. ఈ విషయంపై కౌన్సిలర్ల అందరికి సమాచారం అందించారు. ఈ నెల 22వ తేదీన తూంకుంట మున్సిపాల్టీలో పాల్గొనటానికి కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు కౌన్సిలర్ల అందరికి సమాచారం అందించిన సంగతి తెలిసిందే. అయితే ఈ విషయంలో పలువురు కౌన్సిలర్లు క్యాంపులకు వేరువేరుగా తరలివెళ్లటంతో కౌన్సిలర్లు అంటూ కనిపించకుండ పోయారు. ఓ ఇద్దరు,ముగ్గురు తప్పా అందరు క్యాంపులకు వెళ్లారని సమాచారం. చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డితో పాటు కొందరు కౌన్సిలర్లు క్యాంపులకు వెళ్లటం జరిగింది. అదే విధంగ మున్సిపల్ చైర్మన్ పదవిని కొత్తగా ఆశిస్తున్న ఎస్. రజినివేణుగోపాల్‌రెడ్డి(బిఆర్ఎస్)తో పాటు వైస్‌చైర్మన్ పదవిని కొత్తగా ఆశిస్తున్న ఇ.ఉమశ్రీనివాస్(బిఆర్ఎస్)లు పలువురు కౌన్సిలర్లతో క్యాంపులకు తరలివెళ్లారు. అయితే 11మంది అవిశ్వాసం కోసం సంతకాలు చేసినప్పటికీ



వారిలో ముగ్గురు వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. మరీ ఆ ముగ్గురు నిర్ణయం ఎలా ఉంటుందనేది తెలియాల్సి ఉంది. మరీ ఈ నెల 22న జరిగే అవిశ్వాం సంతకాల పరిశీలన కార్యక్రమంలో పాల్గొంటారా లేదా అనేది డైలామాగ మారింది. అయితే ఇరు వర్గాలు కూడ తమకు కౌన్సిలర్లు మద్దతు ఉన్నారని ఎవరికి వారే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. కౌన్సిలర్లు మెజార్టీ ఉన్న వారు అవిశ్వాసం వైపునా..? అనుకూల వైపున ఉంటారా అనేది చర్చనీయాంశంగ మారింది. మరీ అవిశ్వాసం విషయం ఎలా ఉంటుందోనని అందరిలో ఉత్కంఠత కొనసాగుతుంది. కొందరు కౌన్సిలర్లు మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుండటంతో బిఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకుల్లో టెన్షన్ టెన్షన్ నెలకొని రాజకీయ వేడి నెలకొంది.

తూంకుంట మున్సిపాల్టీ అవిశ్వాస విషయం చర్చనీయాంశంగ మారింది. రెండు గ్రూపుల వారు ఎవరికి వారే తమ ధీమాను వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులు ఆశిస్తున్న కౌన్సిలర్లతోనూ మరి కొందరిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతుండటంతో ఉత్కంఠ పరిస్థితి దాపురించింది. అయితే ఈ మున్సిపాల్టీలో బిఆర్ఎస్‌కు చెందిన వారు 14మంది కౌన్సిలర్లు ఉండగ, 2 (ఇద్దరు) మాత్రమే కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్న సంగతి తెలిసిందే. బిఆర్ఎస్‌లోనే రెండు గ్రూపులు ఏర్పడి ఓ వర్గం చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులను ఆశిస్తూ ఉండ టంతో చర్చనీయాంశంగ మారింది. ఏది ఏమైనా ఈ నెల 22వతేదీ వరకు కౌన్సిలర్ల క్యాంపులు తప్పవని చెప్పవచ్చు.

# పోలీసులు, విద్యార్థుల సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన



మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

**సందీప్ శాండిల్య ఐపీఎస్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మాదకద్రవ్యాల వినియోగం, నివారణపై అవగాహన కల్పించే లక్ష్యంతో, రాచకొండ భద్రతా మండలి రాచకొండ పోలీస్ కమీషనరేట్ సహకారంతో హైదారాబాద్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో మత్తుపదార్థాల దుర్వినియోగ నిరోధక సదస్సు 2024ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించే మార్గదర్శకాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఐపీఎప్ మాట్లాడుతూ... డ్రగ్స్ వినియోగం, సమాజంపై, ముఖ్యంగా యువతపై ఎలాంటి దుష్ప్రభావం చూపుతోందో వివరించారు. డ్రగ్న్స్, ఇతర నిషేధించబడిన సైకోట్రోపిక్ పదార్థాలు వాడడం ద్వారా తెలివైన విద్యార్థులు తమ విద్య, భవిష్యత్తును ఎలా పాడు చేసుకుంటున్నారో వివరించారు.అన్ని రకాల మాదక ద్రవ్యాల దుర్వి నియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. డ్రగ్స్‌పై పోరును సామాజిక బాద్యతగా తీసుకోవాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ లక్ష్యాన్ని సాధించే సామాజిక ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పోలీసులకు సూచించారు. నగరంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కొత్త సంవత్సరానికి 90 పబ్‌లను తనిఖీ చేశామన్నారు. డ్రగ్స్ ప్రాణాంతకమని, వాటి వినియోగంపట్ల మెదడు నియంత్రణ కోల్పోతుందని,జీవితంలో అనేక అనర్థాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. డ్రగ్స్ వాడితే ముందు రెచ్చిపోయి ఆ తర్వాత అలవాటైపోతుందన్నారు. అది లేకుండా బతకలేం అన్న స్థాయికి దిగజారుస్తుందని తెలిపారు.మత్తు పదార్థాలు ఒక్కసారి సేవిస్తే వాటికి శరీరం అలవాటు పడు తుందని, వాటిని మానుకోవాలని, డ్రగ్స్‌కు బానిసలుగా మారిన వారి జీవితాలను దుర్భరంగా మారుతాయని పేర్కొన్నారు. రాచకొండ సిపి సుధీర్ బాబు మాట్లాడు తూ.. విద్యార్థులు తమ జీవితంలో ఒక్కసారి కూడా డ్రగ్స్‌ని ఉపయోగించవద్దని కోరారు. విద్యార్థులకు భరోసా ఇస్తూ అన్ని కళాశాలలు, హాస్టల్లో అవగాహన కార్యక్ర మాలు చేపడుతామన్నారు. అదే సమయంలో, డీలర్లు, డ్రగ్స్ సరఫరా దారుల నుండి వినియోగదారుల వరకు మొత్తం డ్రగ్స్ చైన్నఉ నాశనం చేయడానికి మేము కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాచకొండ పోలీసులు ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మొత్తం 12 పీడి కేసులను నమోదు చేశారని, సుమారు 5 కోట్ల విలువైన డ్రగ్స్, నిషేదిత సైకోట్రోపిక్ పదార్థాలను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రగ్స్ విక్రయదారులు, వినియోగదారులను గుర్తిస్తే ఫిర్యాదు చేయాలని, సరఫరా గొలుసును చేదించేందుకు ఆ సమాదానం ఉపయోగపడుతుందని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ వ్యాపారులు వాటిని వినియోగించరని, యువతను మాత్రమే డ్రగ్స్ విక్రయిస్తున్నారని యువత గమనించాలని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం నిషేధించబడిన మందుల వాడకానికి వ్యతిరేకంగా అవగాహన అవసరమని సీపీ నొక్కిచెప్పారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వాడడం వల్ల విలువైన శారీరక, మానసిక ఆరోగ్యం అనేక విధాలుగా నాశనం అవుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్ పై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొని డ్రగ్స్ ఫ్రీ సొసైటీగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని సీపీ చూచించారు డ్రగ్స్ పై పోరులో రాచకొండ భద్రతా మండలి చేస్తున్న కృషిని సీపీ అభినందించారు. ప్రతి కళాశాలలో డ్రగ్స్ మహమ్మారిపై పోరాడి తోటి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రత్యేక విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీపీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ... డ్రగ్స్ చాలా దారుణమని,విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎంతో మంది అధికారులు, ఇతర విజయవంతమైన వ్యక్తులు తమ జీవితంలో ఏదైనా సాదించడానికి అనేక అడ్డంకులను ఎదుర్కొన్నారనే విషయాన్ని వివరించారు శిక్షణ సమయంలో తమ బ్యాచ్‌మెన్ ఐపీఎస్ ఆఫీసర్ మనోజ్ శర్మ యొక్క స్ఫూర్తిదాయకమైన విజయగాధ అధారంగా రూపొందించబడిన ఇటీవలే బాలీహుడ్ చిత్రం 12 ఫెయిల్ గురించి ప్రస్తావించారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ఆరోగ్యకరమైన అలవాట్లను ఆచరించడం విజయాన్ని చేరుకోవడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎరిన్ ఫిషర్, యుఎస్ కాన్సులెట్ ఛీఫ్ ఇన్వెస్టిగేటర్, డీసీపీలు రాజేష్, పద్మజ, గిరిధర్, ప్రవీన్,కరుణాకర్, అడ్మిన్ ఇందిరా, సునితారెడ్డి, ఎస్ఓటి మురళీదర్, అడ్మిన్ శ్రీనివాస్‌రెడ్డి,ఎండ్ నౌ ఫౌండర్ అనిల్ రాచమల్ల, అర్కేఎస్పీ కోశాధికారి గగన్ దీప్, కోహ్లి, అధికారులు, కళాశాలల విద్యార్థులు తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ నారాయణరెడ్డి, తదితరులు

## దొంగ సంతకాలతో ప్లాట్ల విక్రయాలు

**మేరి సువర్ణభూమి రిసార్ట్స్ యజమానుల ఫిర్యాదుతో కేసు నమోదు**

**దొంగ సంతకాలు నిర్ధారణ కావడంతో నిందితులను అరెస్టు**

**శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త) :** రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామ శివారులో మేరీ సువర్ణభూమి రిసార్ట్స్‌లో డైరెక్టర్‌గా ఉన్న ఇద్దరు వ్యక్తులు దొంగ సంతకాలతో ప్లాట్లను విక్రహించారు. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనం తరం పరారీలో ఉన్న మరో వ్యక్తిని ఈనెల 9న షాద్‌నగర్ పోలీసులు విజయవాడలో అరెస్టు చేసి తీసుకురావడం జరిగింది. ఈ మేరకు శనివారం షాద్‌నగర్ ఏసీపీ కార్యాలయంలో శంషాబాద్ డీసీపీ నారాయ ణరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు వెల్లడిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మేరీ సువర్ణభూమి రిసార్ట్స్‌లో డైరెక్టర్‌గా ఉన్న మంచాల సాయిసుధాకర్, కళ్యాణ్‌చక్రవర్తి అనే ఇద్దరు దొంగ సంతకాలు చేసి కొన్ని ప్లాట్లను విక్రయించారని రిసార్ట్స్ యాజమాన్యం కె.రోజారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, న్యాయస్థానం డాక్యుమెంట్లను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపగా ల్యాబ్ రిపోర్టు ప్రకారం సంతకాలు ఫోర్జరీ కాబడినట్లు నిర్ణారణ కావడంతో వీరిపైన 420, 406, 468, 467, 471 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి 21.12.2021న మంచాల సుధాకర్ అనే వ్యక్తి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని ఆయన తెలిపారు. అనంతరం పరారీలో ఉన్న కళ్యాణ్‌చక్రవర్తిని 09.02.2024న విజయవాడలో అరెస్టు చేసి షాద్‌నగర్‌కు తీసుకురావడం జరిగిందన్నారు. దొంగ సంతకాలతో మోసపూరితంగా ప్లాట్లను అమ్ముతూ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వారు డైరెక్టర్ పదవీలకు రాజీనామా చేశారని, వీరిపై గతంలో కూడా కొత్తూరు, షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయని డీసీపీ మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో ఏసీపీ రంగస్వామి, పట్టణ సీఐ ప్రతాప్‌లింగం, ఎస్సై శరత్‌కుమార్, నర్సింహ్మానాయక్, కరుణాకర్, యాదగిరి తదితరులున్నారు.

## బస్టాండ్‌లో తాగునీటి వసతి పునరుద్ధరణ

**వార్త కథనానికి స్పందన**

**ఆమనగల్లు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ఆమనగల్లు బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన త్రాగునీటి వసతిని తిరిగి మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించారు. ప్రయాణికుల సౌకర్యాల కల్పనకు ఆర్టీసీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని వారు తెలిపారు. శుక్రవారం వార్త జాతీయ దినపత్రికలో ఆర్టీసీ...కక్కుర్తి అనే కథనం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన ఆర్టీసీ అధికారులు ఆర్ఎం, డీఎంలు సంయుక్తంగా శుక్రవారం సాయంత్రం ఆమనగల్లు బస్టాండ్‌ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగానే బస్టాండ్‌లోని టిక్కెట్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన త్రాగునీటి ఫిల్టర్ ట్యాంకు మరమ్మతులకు గురై ప్రయాణికుల దాహార్తి తీర్చలేకపోయింది. విషయం తెలుసుకున్న ఆర్ఎం, డీఎం వెంటనే మరమ్మతులు చేపట్టి త్రాగునీటి వసతిని పునరుద్ధరించాలని స్థానిక సిబ్బందికి ఆదేశించారు. ఈమేరకు యుద్ధప్రాతిపాదికన మరమ్మతులు చేపట్టి త్రాగునీటి వసతి కల్పించారు. కాగా ఆర్టీసీ బస్టాండ్ సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన వార్త జాతీయ దినపత్రికను పలువురులు అభినందించారు.



బస్టాండ్‌లో తాగునీటి వసతి పునరుద్ధరణతో తాగు నీరు పట్టుకుంటున్న ప్రయాణికులు

# మహిళల అభివృద్ధే దేశ, రాష్ట్ర అభివృద్ధికి మూలం

**మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు**
**రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి శ్రీకారం చుట్టిన మహిళా నేతలు**

**చేవెళ్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మహిళల అభివృద్ధే దేశ రాష్ట్ర అభివృద్ధికి మూలం అని మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునితారావు అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో భారీ మెజార్టీ ధ్యేయంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రతి మహిళకు తెలిపి వారిని కాంగ్రెస్ విజయం సంపూర్ణ భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో శనివారం చేవెళ్లలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ స్థాయి భారీ మహిళా సదస్సును మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీంభరత్ హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధే దేశ, రాష్ట్ర అభివృద్ధికి మూలం అని వారికి అన్ని విధాలుగా మేలుచేసే క్రమంలో ఉచిత బస్ ప్రయాణం, 500లకే గ్యాస్ సిలిండర్ వంటి ఎన్నో పథకాలను కేవలం మహిళలకు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.ఇందిరమ్మ స్ఫూర్తితో, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ దీవెనలతో, యువ మహిళా నేత ప్రియాంక నేతృత్వంలో రేపు దేశ వ్యాప్తంగా ఏర్పడ బోయే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు దేశంలో, రాష్ట్రంలో సగభాగమున్న మహిళల మద్దతు ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వివక్షను తరిమేయ్యాలంటే మహిళా సాధికారత అవసరమని తెలిపారు.అందుకు కాంగ్రెస్ మాత్రమే చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఇదే విషయాన్ని ప్రతి మహిళకు వివరించి చైతన్యం పరిచే బాధ్యత ప్రతి



మాట్లాడుతున్న మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునితారావు, పాల్గొన్న మహిళలు



కాంగ్రెస్ మహిళా నాయకురాలు, కార్యకర్త మీద ఉన్నదని వారు తెలిపారు. ఎలాగైతే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ను తరిమి కొట్టినట్లు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ సాధించి మహిళా శక్తిని చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీంభరత్, చేవెళ్ల సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి, చేవెళ్ల మహిళా మండల అధ్యక్షురాలు సమతా వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి


మీటర్ నెంబర్‌కు ఫోన్ అనుసంధానం కార్యక్రమంలో పాల్గొన్న చంద్రారెడ్డి, అధికారులు

**విద్యుత్‌శాఖ ఏడి శంకరయ్య**

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రజల కోసం అందజేస్తున్న పథకాలను వినియోగించుకుని లబ్ధిపొందాలని విద్యుత్ అధికారి ఏడి శంకరయ్య పేర్కొన్నారు. పాపిరెడ్డినగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డితో కలిసి ప్రభుత్వ పథకాల్లో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం శనివారం కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్‌లోని శ్రీశ్రీశ్రీ వీరాంజేయ శివాలయంలో ఏర్పాటు చేసిన మీటర్ నెంబర్‌కు ఫోన్ అనుసంధానం కార్యక్రమంలో వారు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శరత్‌బాబు, బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంతరెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, నాయకులు గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, ఎల్లారెడ్డి, కనకారెడ్డి, కల్పన, శ్రీకాంత్‌రెడ్డి, వసంతరెడ్డి, శకంర్‌రెడ్డి, పాండుగౌడ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయండి


కానాజీగూడ నాలా బ్రిడ్జిని పరిశీలిస్తున్న జడ్‌సి

**కూకట్‌పల్లి జడ్‌సి అభిలాష**

అల్వాల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా రోడ్లు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమీషనర్ అభిలాష అధికారులను ఆదేశించారు. శనివారం ఓల్డ్ అల్వాల్ చౌరస్తా, మచ్చబొల్లారం కానాజీగూడ డైయిరీ ఫామ్ రోడ్డు నాలాలను ఇంజనీరింగ్ అధికారులుతో కలిసి జడ్‌సి పరిశీలించారు. ఓల్డ్ అల్వాల్ ఇందిరాగాంధీ చౌరస్తా విస్తరణకు తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ కష్ట సాధ్యంగా మారిందని జడ్‌సికి ట్రాఫిక్ విభాగం అధికారులు తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళలులో వేలాది వాహనాలు రాకపోకలు కారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వివరించారు. కానాజీగూడా డెయిరీ ఫామ్ రోడ్డుపై ఉన్న కల్వర్టును సైతం విస్తరించాలని జడ్‌సి కోరారు. కొత్త చెరువు బతుకమ్మ కొలనులో పూడుకు పోయి ఉన్న వ్యర్థాలను తక్షణం తొలగించాలని ఆదేశించారు.

## మన గుడి మన వాక్కు అంటూ ఓ భక్తుడు నిరాహార దీక్ష

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : మన గుడి మన హక్కు అంటూ దేవాలయాన్ని పరిరక్షించుకునేందుకు గాను ఓ భక్తుడు రహ్మత్‌నగర్‌లోని బంగారు మైసమ్మ దేవాలయం ముందు నిరాహార దీక్షకు కూర్చున్నాడు. బంగారు మైసమ్మ దేవాలయం ఎంతో చరిత్ర కలిగినదని అయితే ఎవరి సొంతం కాదని దేవాలయం హిందు బందువుల అందరిది అనీ అభిప్రాయపడ్డారు. దేవాలయ నిర్మాణ విషయంలో భక్తులకు గానీ, బస్తీ వాసులకు గానీ, హిందు బంధువులకు గానీ ఎవరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దేవాలయ నమూనాలపై బస్తీ వాసులతో ఎలాంటి సంప్రదింపులు జరుపకుండా ఎవరి సలహాలు, సూచనలు తీసుకోకుండా కొందరు స్వార్ధ పూరితంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ దేవాలయాన్ని అతని అజమాయిషీతో తమ ఆధీనంలోనే ఉంచుకోవాలని చేస్తున్న ప్రయత్నాలను నిరసనగా వారి చర్యలను ఖండిస్తూ ఈనిరాహార దీక్ష చేస్తున్నట్లు ఆ యువకుడు పేర్కొన్నాడు. దేవాలయ నూతన కమిటీని ఏర్పాటు చేయాలని బస్తీ వాసుల అందరి అంగీకారంతోనే నిర్మాణ పనులు ముందుకు సాగాలని డిమాండ్ చేశారు.

## వైభవంగా కట్టమైసమ్మ తల్లి జాతర


కట్టమైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**పోటెత్తిన భక్తజనం**

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : భక్తులు కోరిన వరిలిచ్చే కొంగు బంగారు తల్లి, సిరులిచ్చే శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లి, శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు అంగరంగా వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఇందులో భాగంగా మొదటి రోజైన శనివారం ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ, పంచామృత అభిషేకము, ఉదయం 8 గంటలకు పుణ్యావచనము, గణపతి పూజ, అంకురార్పణ, దీక్షాధారణ, అగ్ని ప్రతిష్ఠ, నవవర్ణజప హోమము, మధ్యాహ్నము 12 గంటలకు కళ్యాణము, తలంబ్రాలు, ఒడిబియ్యాలు, సాయంత్రం 5 గంటలకు సూరారం గ్రామములో గల శ్రీ రామాలయము గుడి వద్ద నుండి అమ్మవార్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులతో పాటు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## 18న "దొడ్డి కొమరయ్య ఆత్మగౌరవ భవనం" ప్రారంభం

**హాజరుకానున్న రేవంత్‌రెడ్డి, సిద్ధిరామయ్య, దత్తాత్రేయ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: ఈనెల 28న కోకాపేట్‌లోని దొడ్డికొమురయ్య ఆత్మగౌరవ భవనంను ప్రారంభించనున్నట్లు తెలంగాణ కురుమ సంఘం అధ్యక్షులు ఎంఎల్‌సి ఎగ్గెమల్లేష్ కురుమ తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి మాట్లాడారు. ఈనెల 17న నగరంలో షెపర్డ్ ఇంటర్నేషనల్ మీటింగ్ జరుగుతుందని 18న భవన ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, కర్ణాటక సిఎం సిద్దిరామయ్య, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయలతోపాటు దేశంలోని కురుమ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. కొడ్డికొమరయ్య భవనం నిర్మాణం కోసం గత ప్రభుత్వం 10ఎకరాలు, 10కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఈభవనంలో రాష్ట్రం నలుమూలన ఉన్న కురుమ విద్యార్థులను ఐఏఎస్,ఐపిఎస్‌లుగా తీర్చిదిద్దే కేంద్రాలుగా నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రటరీ బండారు నారాయణ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు శ్రీనివాస్, కోశాధికారి కటన్ట మల్లేష్, ఉపాధ్యక్షులు కొండల్ రాజు, కొలువుల నర్సింహ్మా, ఎక్కాల కన్నా, మహిలా అధ్యఓఉలరాలు బాలమణి, యూత్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


గంధంగూడ కేకేనగర్-2లో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు

నార్సింగి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : బండ్లగూడ కార్పోరేషన్ గంధంగూడ గ్రామం కేకే-2 కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. హైదరాబాద్‌లో పేరుగాంచిన విరంచి ఆసుపత్రి సహకారంతో ఆదిత్య మల్లి స్పెషల్ ఆసుపత్రి యాజమాన్యం ఈ ఉచిత వైద్య శిబిరంను నిర్వహించింది. 150.మందికి పైగా ప్రజలు వచ్చి జ్వరం, దగ్గు, కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, కంటి చూపు, మలబద్ధకం, బిపి, షుగర్, థైరాయిడ్ వంటి రోగాలకు చికిత్సలు చేయించుకున్నారు. ప్రజలను పరీక్షించిన వైద్యులు ఉచితంగానే మందులు కూడా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంను బిజెఎంసి కాంగ్రెస్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఆసుపత్రి నిర్వాహకులు రాజారాం, రవీందర్ పర్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ నిరుపేదలు, దినసరి కూలీలు అధికంగా ఉన్న బస్తీలలో ఆసుపత్రిని ప్రారంభించి తక్కువ డబ్బులతో నాణ్యమైన వైద్యంను అందించాలని ముందుకు వచ్చిన ఆసుపత్రి యాజమాన్యంను అభినందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివలీల, నవీన్, శ్రీనివాస్, మేధా సుధాకర్, బాలకృష్ణ, శోభ, వినయ్ కుమార్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఇటికాల చైతన్య లక్ష్మికి డాక్టరేట్

సైఫాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: ఇటికాల చైతన్యలక్ష్మి హిందీ విభాగంలో 'విభూతి నారాయణ్ కే కథా సాహిత్య మే యుగ్ బోద్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్‌ను ప్రకటించింది. డాక్టర్ అవినాశ్ జైస్వాల్ ఆధ్వర్యంలో ఆమె పరిశోధన చేశారు. ఈ చైతన్యలక్ష్మి టి-జెఏసి (తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి) ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం కుమార్తె. పురుషోత్తం ఉస్మానియా విశ్వవిద్యాలయం, నిజాం కళాశాలలో ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు.

## ఖేలో ఇండియా స్ఫూర్తితో క్రీడలను ప్రోత్సహించాలి : మల్కా కొమురయ్య


బొల్లారంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌ను ప్రారంభిన్న బిజెపి నేత మల్కకొమురయ్య తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తామని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి విద్యా సంస్థల చైర్మన్, బిజెపి నేత మల్కా కొమురయ్య తెలిపారు. శనివారం కంటోన్మెంట్ బొల్లారంలోని ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఖేలో ఇండియా స్ఫూర్తితో ఇలాంటి క్రీడలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ టోర్నమెంట్‌లో 40 జట్లలో 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ విగ్రహా పరిసర ప్రాంతాల అభివృద్ధి



కంటోన్మెంట్,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్‌లోని సికింద్రాబాద్ స్టేషన్ ఎదురుగా ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహా పరిసర ప్రాంతాలను 6.85 లక్షల వ్యయంతో అభివృద్ధి జరిగిందని మల్కాజిగిరి పార్లమెంట్ టీడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.గౌరి శంకర్ యాదవ్ తెలిపారు. తన అభ్యర్థన మేరకు జిహెచ్ఎంసి జనరల్ నిధుల నుంచి అభివృద్ధి జరిగినందుకు జోనల్,డిప్యూటీ కమిషనర్లకు అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుకి సన్మానం



కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: చేవెళ్ల పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ రివ్యూ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్‌గౌడ్ నాయకత్వంలో హాఫీజ్‌పేట్ కార్పోరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావుని శనివారం ఘనంగా సన్మానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పోరేటర్ బాషిపాక నాగమణి, సంగి విజయ, యమునా, స్వాతి పెద్ద ఎత్తున మహిళలు తరలివెళ్ళి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిధులు కేటాయింపు

చార్మినార్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిధులు కేటాయించటం పట్ల బహదూర్‌పుర నియోజకవర్గం కాం గ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటు పడిందని ఆయన తెలిపారు.ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో బిసి సంక్షేమానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు కేటాయిందిందని,అదే విధంగా మైనార్టీలు,విద్య, ఆరోగ్య,వ్యవ సాయం,పుర పాలక, పంచాయతీ రాజ్,విద్యుత్ శాఖలతో పాటు అన్ని రంగాలకు తగినన్ని నిధులు కేటాయించటం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు రాజేష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## లెటర్ ఇవ్వనందుకు పోస్ట్‌మెన్‌పై దాడి చేసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : లెటర్ ఇవ్వనందుకు ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పోస్ట్‌మెన్‌పై దాడి జరిపిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో చోటు చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు కథనం ప్రకారం.. కాళీమందిరం పోస్టాఫీస్‌లో శ్రీ కాంత్ పోస్ట్‌మెన్‌గా పని చేస్తున్నాడు.సొసైటీ పేరు మీద ఉన్న ఓ లెటర్ వచ్చింది.పోస్ట్‌మెన్ ఆ లెటరు తీసుకుని చిరునామా ఉన్న ఇంటికి వెళ్ళాడు.ఇంటి అడ్రసులో సదరు వ్యక్తి లేకపోవటంతో పోస్ట్‌మెన్ తిరిగి వెళ్లి పోయాడు.కొంత సమయం తర్వాత మల్లిఖార్జున్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శ్రీ కాంత్ వద్దకు వచ్చి మా అంకుల్ పేరు మీద ఉన్న లెటర్ ఇవ్వాలని కోరాడు.కార్యదర్శి పేరు మీద ఉన్న లెటర్ ఇవ్వలేమని శ్రీ కాంత్ తెలిపారు.కోపంలో సాఫ్ట్‌వేర్‌ఉద్యోగి మల్లిఖార్జున్ పోస్ట్‌మెన్ శ్రీ కాంత్‌పై రాయితో దాడి జరి పాడు. ఈ సంఘటనలో పోస్ట్‌మెన్ శ్రీ కాంత్ గాయాల పాలయ్యాడు.

## ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యానికి కుట్ర

**అఖిలభారత బ్యాంకు ఉద్యోగులసంఘం ఉపాధ్యక్షులు ఎన్.శంకర్**



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: అత్యంత స్థిరత్వం ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేసేందుకు మోదీ ప్రభుత్వం కుట్రపన్నుతుందని, వాటి ప్రైవేటీకరణకు మార్గం సుగమం చేసేందుకు అనేక కుటిల ప్రయత్నాలు చేస్తుందని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి బదులుగా వాటిని ధ్వంసం చేయడానికి మోదీ ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమని ఏఐబిఈఏ జాతీయ ఉపాధ్యక్షులు, అఖిలభారత యూనియన్ బ్యాంక్ ఉద్యోగులసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్.శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం కాచిగూడలోని మ్యాడం అంజయ్యహాల్‌లో యూనియన్ బ్యాంక్ అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ సంయుక్త ప్రాంతీయ ద్వివార్షిక మహాసభలు ఏఐయుబిఈఏ కార్యనిర్వాహాక అధ్యక్షులు టి.రవీంద్రనాథ్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. దీనికి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తిరోగమన విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ధ్వంసం అవుతుందని, వ్యవసాయం, పరిశ్రమలు, మౌళిక సదుపాయాల అభివృద్ధికి ఆయువుపట్టుగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులకు కూడా ప్రైవవేటీకరించడం, వీలినాలు చేయడం వంటివాటితో దేశంలో ఆర్థిక మందగమనం వేగంగా పెరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో యూనియన్‌బ్యాంక్ ఛీఫ్ జనరల్ మేనేజర్ హైదరాబాద్ జోన్ కె.భాస్కర్‌రావు, యుబిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏ.రవికుమార్, యూనియన్‌బ్యాంక్ అవార్డు ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ డివిజన్‌లో పెండింగ్ పనులు త్వరలో పూర్తి

**కార్పొరేటర్ పావనీ వినయకుమార్**



చిక్కడపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: త్వరలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా గాంధీ నగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం గాంధీనగర్‌లోని కార్పొరేటర్ క్యాంప్ కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఇంజనీర్ గీత, అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్‌లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు ప్రారంభమై పెండింగ్‌లో ఉన్న పనులు, నిధులు మంజూరై ఇంకా ప్రారంభం కాని పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పనులు త్వరితగతిన ప్రారంభించుకునే విధంగా చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ కూడా పాల్గొన్నారు.

## భరతమాత ముద్దుబిడ్డలకు భారతరత్న ప్రకటనలపై హార్షం

సైఫాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: భరతమాత ముద్దుబిడ్డలు, ఆర్థిక సంస్కరణల సృష్టికర్త, మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు, రైతు బాంధవుడు చరణ్‌సింగ్, ప్రముఖ రాజకీయ వేత్త ఎల్.కె.అద్వాని, ప్రముఖ వ్యవసాయ శాస్త్ర వేత్త స్వామినాధన్‌కు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' అవార్డులు ప్రకటించడం పట్ల భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధిలో విశేషమైన సేవలు అందించిన ఈ ప్రముఖులకు ప్రధాని నరే ంద్రమోదీ భారతరత్న అవార్డులు ప్రకటించడం పట్ల యావత్ దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో తెలంగాణకు చెందిన పివి నరసింహారావుకు తొలిసారిగా భారతరత్న అవార్డు ప్రకటించడం తెలుగు ప్రజలకు గర్వంగా ఉందన్నారు.

## మహదేవ్ మందిరంలో వైభవంగా మహా శివరాత్రి మహోత్సవాలు



చార్మినార్,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో శ్రీ మహా శివరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని మందిరం కమిటి కన్వీనర్ అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. శివరాత్రి సందర్భంగా శ్రీ మహదేవ్ మందిరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.ప్రతీ సంవ్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడ శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు 21 వేల రుద్రాక్షలను పంపిణీ చేయనున్నామని ఆయన తెలిపారు.చార్మినార్ సమీపంలో ఉన్న శ్రీ మహదేవ్ మందిరం చాలా పురాతనమైనది.చార్‌కమాన్ షరాఫీ అసోసియేన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది మందిరంలో శివరాత్రి మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతాయి.శివరాత్రి రోజున రుద్రాభిషేకం,మహా హారతి,రా త్రి 8.30 గంటలకు భజన సంధ్య కార్యక్రమాలు జరుగుతాయని కన్వీనర్ అజయ్ కుమార్ అగర్వాల్ వెల్లడించారు.

## ఆటపాటలతో మనోవికాసం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: యాంత్రిక జీవనంలో పోటీ ప్రపంచంలో చదువులు, పరీక్షల ఒత్తిళ్ళ నుంచి బయటపడాలంటే ఆటపాటలు, క్రీడా సాంస్కృతిక వికాసం ద్వారా మనోవికాసం ఏర్పడుతుందని వక్తలు పేర్కొన్నారు. క్రీడా, సాంస్కృతి కోత్సవాల ద్వారా శారీరక బలం ఏర్పడుతుందన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి కాకాస్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలో చిన్నారులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వార్షిక క్రీడోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సరోజా వివేక్ పాల్గొని ప్రసంగించారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, క్యారమ్స్, చెస్ లాంటి క్రీడలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాలను కనబరిచారు. మేముసైతం అంటు బాలురకు ధీటుగా బాలికలు క్రీడలలో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్స్, ప్రిన్సిపాల్స్, పీఈటీలు, సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు కొనియాడారు.

## 16న దేశవ్యాప్త బంద్‌కు కార్మిక సంఘాల సమావేశం


ప్రసంగిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత ఎం.కోదండరెడ్డి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల పిలుపులో భాగంగా 16నజరిగే 'గ్రామీణ భారత్ బంద్' జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి(సిపిఎం), ఎం.కోదండరెడ్డి(కాంగ్రెస్ పార్టీ), హన్మేష్(ప్రజాపంథా రాష్ట్ర నాయకులు), గోవర్దన్(సిపిఐఎంఎల్, న్యూడెమోక్రసీ), జెవి.చలపతిరావు(న్యూడెమోక్రసి నేత), మురహరి(ఎస్‌విసిఐ రాష్ట్ర కార్యదర్శి), ప్రసాద్(సిపిఐఎంఎల్ రాష్ట్ర నేత), ఎం.కె.బోస్(టిఎన్‌టియుసి), రైతు సంఘం నాయకులు పశ్య పద్మ, పోతినేని సుదర్శన్‌రావు(రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు), టి.సాగర్(రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఆర్.చంద్రశేఖర్, మండల వెంకన్న, కొండల్, జక్కుల వెంకటయ్య, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, కార్మిక సంఘాల నాయకులు పాలడుగు భాస్కర్(సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), బాల్‌రాజ్(ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), విజయకుమార్ యాదవ్(ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు), జనార్దన్(ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), మారన్న (బిఆర్‌టియు), భరత్(ఎఐటియుసి రాష్ట్ర ఇంచార్జ్), భూపాల్, జె.వెంకటేశ్, పి.శ్రీకాంత్,వై.సోమన్న, పి.సుధాకర్(సిఐటియు), ఎం.శ్రీనివాస్(ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి), కె.సూర్యం(ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో అన్నిసంఘాలు ఏకమై విజయవంతంచేయాలని పిలుపునిచ్చిందది. ప్రజాసంపదను, సహజ వనరులను స్వదేశీ, విదేశీ దోపిడీదారులకు దోచిపెట్టే కేంద్ర బిజెపి విధానాలను ప్రజలకు వివరించాలనని, ఇందుకు సాగుతున్న ప్రగతిశీల ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్రవాదులు మద్దతునిచ్చి ప్రత్యక్ష భాగస్వాములై సహకరించాలని సమావేశం కోరిం

## మెగా ఉచిత వైద్య శిబిరం

అల్వాల్, ఫిబ్రవరి 10 ప్రభాతార్త: మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిభిరం జరిగింది. ఇందిరానగర్ రాజీవ్ గాంధీ నగర్‌లో జరిగిన శిభిరాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌లు పరిశీలించారు. పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ప్రతినిధులకు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరంలో ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటుగా ఆపరేషన్‌లు అవసరమైన రోగులకు సేవలు అందిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు. జనరల్, కంటి, దంత, బిపి, షుగర్, రోగాలకు సంబంధించిన పూర్తిస్థాయి పరీక్షలు వైద్యులు చేశారు.

## సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వెంకట గోవిందరావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ముషీరాబాద్ నియోజకవర్గానికి, పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సి.వెంకటగోవిందరావు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్ యాదవ్ ఉత్తర్వులను జారీ చేసి శనివారం గాంధీనగర్ డివిజన్‌లో నియామకపు పత్రాలను వెంకట గోవిందరావుకు అందించారు. ఈ సందర్భంగా సి.వెంకట గోవిందరావు మాట్లాడుతూ పార్టీ తనపై నిలిపన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీకి అంకిత భావంతో పనిచేయడంతో పార్టీ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానన్నారు.సికింద్రాబాద్ జిల్లా పరిధిలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఎం.విజయకుమార్, పవన్, జానకీ సుధాకర్, పవన్, పురుషోత్తమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో ఇద్దరు బాలికల అదృశ్యం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: పాఠశాలకు వెళ్లి ఇద్దరు బాలికలు అదృశ్యమైన సంఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులు కథనం ప్రకారం అడ్డగుట్ట బి-ౖసెక్షన్‌లో నివాసం ఉంటున్న బాబు కూతురు అక్షిత (15),10వ తరగతి చదువుతుంది. అదే విధంగా కవిత కుమార్తె ప్రసన్న (15) 10వ తరగతి చదువుతుంది. ఈ నెల 9వ తేదీన వీరిద్దరు స్కూల్‌కు వెళ్లి తిరిగి రాలేదు, వారి అచూకీ కోసం ఎక్కడ వెతికిన ఫిలితం లేక పోవడంతో వారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన అక్షిత,ప్రసన్నల అచూకీ కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## చిన్నారిపై వృద్ధుడు అత్యాచారం

చార్మినార్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : ఆరు సంవత్సరాల బాలికపై డబ్భై సంవత్సరాల ఓ వృద్ధుడు అత్యాచారం జరిపిన సంఘటన పాతబస్తీ హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ సురేందర్ కథనం ప్రకారం. హుస్సేనీఆలం పరిధిలో ఆరు సంవత్సరాల బాలికను డబ్భై సంవత్సరాల వయస్సు గల వృద్ధుడు శు క్రవారం రాత్రి అత్యాచారం జరిపాడు. బాధిత బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు వృద్ధుడిపై 376 ఎ.బి,పోక్సో యాక్టు 6 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. శనివారం వృద్ధుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహాలక్ష్మీ దరఖాస్తు పత్రాలు పరిశీలించిన కమిషనర్


బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలోని పలు వార్డులలో మహాలక్ష్మీ పతకం దరఖాస్తు పత్రాలు పరిశీలిస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మహాలక్ష్మీ పథకం దరఖాస్తు పత్రాల పరిశీలన ప్రారంభమైందని కమీషనర్ శరత్‌చంద్ర వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మీ పతకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను ఎంపిక చేసేందుకు దరఖాస్తు పత్రాలను ఇంటింటికి వెళ్లి పరిశీలిస్తున్నామని కమీషనర్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారంతా గ్యాస్‌బుక్, ఆధార్ కార్డులను విచారణకు వచ్చే అధికారులకు ఖచ్చితంగా చూపించాలని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మహాలక్ష్మీ పతకం దరఖాస్తు దారులకు త్వరలోనే రూ.500.లకే గ్యాస్ బండలు ఇచ్చేందుకు సిద్దమయ్యారని, ఈ నేపథ్యంలోనే దరఖాస్తుల విచారణను వేగంగా చేయిస్తున్నారని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణకు వస్తున్నారని, దరఖాస్తు దారులంతా ఇళ్ల వద్దనే ఉండి అధికారులకు పూర్తి సహకారం అందించాలని కమిషనర్ శరత్‌చంద్ర సూచించారు.

## యువకుడి ఆత్మహత్య

**ధారూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పురుగుల మందుతాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ధారూర్ స్టేషన్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ధారూర్ స్టేషన్ గ్రామానికి చెందిన అమీద్‌ఖాన్ (21) ఆటో డ్రైవర్‌గా జీవనం సాగించేవాడు. శుక్రవారం ఉదయం తన తండ్రి ఫోన్ చేసి ఎక్కడ ఉన్నావని అడుగగా పాత ఇంటి దగ్గర ఉన్నాను అని తడబడుతూ సమాధానం చెప్పడంతో అనుమానించిన తండ్రి అక్కడికి వెళ్లి చూడగా స్పృహ తప్పి పడిపోయి ఉన్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతనిని వికారాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్య కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తీసు కెళ్లగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి హమీద్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు గురుకుల విటిజి సెట్ పరీక్ష

**మొయినాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024 -25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో సీట్ కోసం తోల్‌కట్ట సమీపంలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కాలేజీలోగల తమ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీ, వికారాబాద్‌లో ఎంట్రన్స్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ డాకె శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఈ సెంటర్ చేవెళ్ల నుంచి మొయినాబాద్ రోడుల్ తోల్‌కట్ట గేట్ వద్ద నుంచి నక్కలపల్లి వెళ్లే దారిలో ఉంటుందని ఆయన తెలిపారు. పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు జరుగనుందని శర్మ తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 10గంటలకే పరీక్ష సెంటర్‌కు చేసుకోవాలని విద్యార్థులను ఉదయం11.10 నిమిషాల వరకు మాత్రమే లోనికి అనుమతించడం జరుగుతుందని శర్మ తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు తమ హాల్ టికెట్‌తోపాటు ఆధార్ కార్డు వంటి గుర్తింపు కార్డు హాల్ టికెట్‌పై ఏవైనా తప్పులుంటే సవరించడానికి విలుగా ఉంటుందని శర్మ తెలిపారు.

## చేవెళ్ల పాఠశాల విద్యార్థినులకు సన్మానం



**మొయినాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల చేవెళ్లలో స్పోర్ట్స్ గేమ్స్ అథ్లెటిక్స్‌లో విద్యార్థినులు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో విజే తలైన వారికి మరియు ఇగ్నైట్ ఫేస్ట్ 2023-24 వార్షిక సంవత్సరంలో పోటీలలో రీజియన్ లేవల్ స్టేట్ లెవల్‌లో విజేతలైన మొత్తం 40 మంది విద్యార్థినులకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొయినాబాద్ మండల ఎంఈవో శ్రీ వెంకటయ్య విచ్చేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి యంఈవోకు స్వాగతం పలికారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

**ఆమనగల్లు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని మహతి పాలి క్లినిక్ ఆధ్వర్యంలో నేడు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు నాగిళ్ళ యాదగిరి తెలిపారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డా.శేషం శ్రీనిధితోపాటు ఇతర వైద్య బృందం పాల్గొని ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. బస్టాండ్ ఉన్నత పాఠశాల ప్రక్కన, అపోలో క్లినిక్ వెనుక ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేశామని, వయో భేదం లేకుండా వృద్దులు, మహిళలు, చిన్నపిల్లలు, పురుషులు అర్హులైన ప్రతిఒక్కరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా ఉచిత ఆరోగ్య శిబిరం పురష్కరించుకుని రక్తపరీక్షలపై కూడా రాయితీ కల్పించినట్లు ఆయన వివరించారు.

## ప్రజాపాలనలో ప్రజా రంజక బడ్జెట్

### పిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్‌రెడ్డి

**ధారూర్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** తెలంగాణలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనలో ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని ఓ ప్రకటనలో పిసిస ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. సకల జనుల సంక్షేమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. రాష్ట్రంలో మార్పు మొదలైందని త్వరలో మరో రెండు గ్యారంటీల అమలు జరగనుంది అని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైంది అని పిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్‌రెడ్డి తెలిపారు.

## ఆపరాల సాగు అన్నింటా లాభదాయకం

### భారతీయ నూనె గింజలు సంస్థ డైరెక్టర్ ఆర్కే మధుర్



సమావేశంలో రైతులతో మాట్లాడుతున్న ఆర్కే మధుర్

**ధారూర్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** అపరాల సాగుతో నేలకు మానవులకు అన్నింట శ్రేయస్కారం ఉంటుందని భారతీయ నూనె గింజలు సంస్థ డైరెక్టర్ ఆర్కే మధుర్ అన్నారు. శనివారం మండల పరిధిలో గురదోట్ల రైతు వేదికలో వివిధ గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు పోషకాహారాన్ని అందించడంలో చిక్కుల్లో అని కూడా పిలవబడే పప్పు ధాన్యాలు కీలకపాత్ర పోషించిందని అన్నారు. పప్పు విశిష్టత దాని తినడం వలన కలిగే లాభాలను తెలిపారు. అనంతరం గత మూడు సంవత్సరాలతో కందులను తప్పు చేసి అదనపు ఆదాయం పొందుతున్న మహిళలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత డాక్టర్ రమణ శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి డాక్టర్ లక్ష్మమ్మ డాక్టర్ శాంతలక్ష్మి డాక్టర్ దివ్వ ఏడీఏ వినోద్ కిరణ్ సౌజన్య ఝూన్సీ రాణి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా గ్రామీణ బంద్

**కొడంగల్, ఫిబ్రవరి 10ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కిసాన్ మోర్చా,కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ అద్వర్యంలో ఈనెల 16న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు సురేష్ పిలుపునిచ్చారు.శనివారం స్థానిక ఐబిలో విలేకరులతో మాట్లాడుతు గ్రామీణ ప్రాంతంలో ఉపాధిహామీ పనులను 100 రోజుల నుంచి 200 రోజుల వరకు పెంచాలని, దినసరి కూలీ రూ.800 బిల్లును తీసుకురావాలని,స్వామినాథన్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కిసాన్ మోర్చా కార్మిక సంఘం నాయకులు మల్లప్ప,అంజిలప్ప, బాల్యానాయక్, రామునాయక్,బాబ్యానాయక్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.





ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న రాజేంద్రనగర్ అడిషనల్ డిసిపి సాధన రేష్మి సూచన

## విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు నేర్చుకోవాలి

### రాజేంద్రనగర్ అడిషనల్ డిసిపి సాధన రేష్మి సూచన

**చేవెళ్ల ఫిబ్రవరి 10,ప్రభాతవార్త** కళశాలలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు విద్యాతో పాటు నైతిక విలు వలను నెర్చుకోవాలని రాజేంద్రనగర్ అడిషనల్ డిసిపి సాధన రేష్మి సూచించారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ ఫంక్షన్ హాల్‌లో శ్రీ చైతన్య జూనియర్ మరియు డిగ్రీ కళశాల విద్యార్దుల విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ అడిషనల్ డిసిపి సాధన రేష్మి మాట్లాడుతూ విద్యతో పాటు వినయంను కూడ అలవర్చుకోవా లన్నారు. విద్యార్దులు చదువుకుటే మంచి భవష్యత్తు ఉంటుందని, తల్లి దండ్రుల మాటలను ఎవరైతే గౌరవిస్తారో వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్దినులు తమ నడవడికను ఎప్పటికప్పుడు నెమరువెసుకుంటు సైబర్ నేరాలపై అవగామన కల్గిఉండాలన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఎదురైన వారు వెంటనే పోలీసులను, 100 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. రోడ్డ మీద ప్రయాణం చేస్తున్నప్పుడు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో అశతో కళశాలకు పంపిస్తున్నారని, వారి అశయాలను తూచా తప్పాకుండా పాటించాలన్నారు.విద్యార్దులు విద్యలో రాణించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పెరును తీసుకురావాలన్నారు. చేవెళ్ల ఎసిపి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ మంచి ప్రవర్తన కలిగిన విద్యార్దులు మాత్రమే సమాజంలో మహనీయులుగా ఎదుగుతా రన్నారు. సమాజంలో ఎదుగిన వ్యక్తులను దేవుళ్లగా కోలుస్తారన్నారు.మంచి చేడులను చూసుకుంటు మంచి మార్గంలోనే నడుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ శేఖర్, డైరెక్టర్‌లు శ్రీకాంత్,మనోహర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి విద్యార్దులు తదితరులు పాల్గోన్నారు.

## 16న జరిగే గ్రామీణ బందు జయప్రదం చేయాలి



సర్పంచ్‌ను సత్కరించిన గ్రామస్థులు

**యాచారం ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న చేపడుతున్న గ్రామీణ బందును జయప్రదం చేయాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి పెద్దయ్య పేర్కొన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామంలో 16న దేశ వ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ బందు కార్యక్రమలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మోడీ అవలంభిస్తున్న తీరు ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అలంపల్లి జంగయ్య,జిఎంపిఎస్ మండల కార్యదర్శి బర్ల మల్లేష్,ప్రజాసంఘాల నాయకులు కట్టెల కృష్ణయ్య,రమేష్,పర్వతాలు,రామ్ రెడ్డి,యాదయ్య,కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉంటాం : భట్టు కిషన్‌రెడ్డి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

**మాడ్గుల,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** పదవులు ఉన్న లేకున్న ప్రజలకు అండగా ఉంటాంమని ఆమన్‌గల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్,కొల్కులపల్లి ఎంపిటీసీ సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల ఐదేళ్ల కాలంలో మండలంలోని గ్రామాల అభివృద్ధికి సర్పంచుల చేసిన కృషి మరువలేనిదన్నారు.కొల్కులపల్లిలో సర్పంచ్ భట్టు అనురాధ కిషన్‌రెడ్డి,వార్డు సభ్యులకు గ్రామస్థులు ఘనంగా సన్మాన కార్యక్రమంలో నిర్వహించారు.కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండి సేవలు అందిచారని గుర్తుకు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీఉప సర్పంచ్ ధనయ్య, నర్సి రెడ్డి,వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యయులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**తాండూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జిటిఏ) నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. శనివారం తాండూరు మండల విద్యావనరుల కేంద్రంలో తహసిల్దార్ తారాసింగ్, ఎంపిడిఓ సుదర్శన్‌రెడ్డి, ఎంపిఓ రతన్‌సింగ్, మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్, జిటిఏ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నర్సింహారెడ్డి, సంఘం ఉపాధ్యాయులతో కలిసి నూతన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంలు సత్యనారాయణ, ఇందుప్రియ, జిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి సుధీర్, తాండూరు మండల అధ్యక్షులు వెంకట్‌రాములు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆరాధన, ప్రధాన కార్యదర్శి నళిని, కార్యవర్గ సభ్యులు కరుణామయుడు, నరేందర్, ఈశ్వర్, సంతోష్, రామకృష్ణ, అంజయ్య, ప్రభులింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం

### యేసు ప్రభు విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**కొందుర్గు, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త) :** సమాజంలోని ప్రతి మనిషికి ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం నాడు కొందుర్గు గ్రామ పంచాయతీ పరిధిలోని లూర్దునగర్‌లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు యారం ప్రతాప్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన యోసు ప్రభువు విగ్రహాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అందరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వహకులు ఎమ్మెల్యేకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, కొత్తూరు మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, విచారణ గురువు స్లీవారెడ్డి స్థలదాత రాజారమేష్‌రెడ్డి, చర్చి పూజా గురువులు కె.మర్రెడ్డి, బాలశౌరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు జార్జిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, కృష్ణారెడ్డి, బొరిగ నరేందర్, బ్యాగరి రవి, ఎ.మానయ్య, కృష్ణయ్య, రఘుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



యేసు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్, తదితరులు



సమ్మె నోటీసును అందిస్తున్న నాయకులు

## సమ్మె నోటీస్ ఇచ్చిన పంచాయతీ కార్మికులు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు ఈ నెల 16న సమ్మె చేస్తున్నారని సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, సిఐటియు శంకర్‌పల్లి మండల నాయకులు ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం వారు ఎంపిడిఓ కార్యాలయంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా తీసుకొచ్చారని, ఇది చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. అదేవిధంగా కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు మల్లేష్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుకు శుభాకాంక్షలు



జ్యోతి భీమ్ భరత్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన జ్యోతి భీమ్ భరత్‌కు శంకర్‌పల్లి మండల దొంతన పల్లి వివేకానంద యూత్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నాయకుడు అశోక్ (శ్యామ్) శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. కష్టించి పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిటిరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

### పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్,దుద్యాల్ మండలాల పరిధిలో వివిధ గ్రామాలకు నూతనంగా బీటీ రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేయడం జరిగిందని కాంగ్రేస్‌పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్,ఆవుటి శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొంరాస్‌పేట్,దుద్యాల్ మండలాల పరిధిలో రోడ్లు లేని గ్రామాలకు ప్రభుత్వం నూతనంగా బీటీ రోడ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.బీటీ రోడ్ల నిర్మాణం కోసం 38కోట్ల 61 లక్షలు మంజూరు కావడం జరిగిందని త్వరలోనే పనులకు సంబంధించిన అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఎన్నో సంవత్సరాలుగా బీటీ రోడ్ల కోసం ఎదురుచూస్తున్న ప్రజల కోరిక నేరవేరనుందని,రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతతజ్ఞతలు తెలిపారు.రోడ్ల నిర్మాణంతో గ్రామాల నుండి రవాణా సౌకర్యం మేరుగుపడి అత్యవసర సమయంలో ప్రజలు ఎదుర్కోటున్న ఇబ్బందులు తొలగిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో రాజేష్‌రెడ్డి,అంజిల్‌రెడ్డి, వెంకటయ్య,మల్లికార్జున్,నర్సి ములు,కృష్ణ,భీమయ్యగౌడ్,సంతోష్‌కుమార్,రాములు,అనంతయ్య,కిష్టప్ప,కాంగ్రేస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 14వ తేది బుధవారం 11.30ని,,లకు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ శ్రీదేవి తెలిపారు.మండల ప్రాదేశిక సభ్యులు, కోఆప్షన్ సభ్యులు,గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు,మండల స్థాయి అధికారులు ప్రతి ఒక్కరు కూడా ఈ నెల 14వ తేది ఉదయం 11గంటల 30 ని,,లకు మండల ప్రజాపరిషత్ కార్యలయంలో వివిధ శాఖలపై సమీక్ష సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశంకు అందరు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## తొండుపల్లిలో ఇద్దరు కవల పిల్లల అదృశ్యం

### టీచర్ మందలించడంతో వెళ్లిపోయిన చిన్నారులు



అదృశ్యంమైన అనురాగ్, మనీష్ కూమార్

**శంషాబాద్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** స్కూల్లో ఉపాధ్యాయులు మందలించడంతో ఇద్దరు చిన్నారులు శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లిలో చోటు చేసుకుంది. అదృశ్యం అయిన అనురాగ్, మనీష్ కూమార్‌ల కోసం అటు తల్లిదండ్రులు ఇటు పోలీసులు గాలిస్తున్నారు. ఈ సంఘటన శనివారం శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్‌శ్రీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం తొండుపల్లి గ్రామానికి చెందిన సుమన్‌దేవి రాకేష్ శర్మ దంపతులకు కవల పిల్లలు ఉన్నారు. 12 సంవత్సరాల వయసున్న వీరిద్దరూ తొండుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి చదువున్నారు. కాగా 8వ తేదీన ఈ విద్యార్థులు పాఠశాల నుంచి వచ్చే సమయంలో ఒక చిన్న బల్బు, వైరు ను ఇంటికి తీసుకుని వచ్చారు. మరుసటి రోజు పాఠశాలకు వెళ్లగా ఉపాధ్యాయులు మందలించి రేపు వచ్చే సమయంలో మీ తల్లిదండ్రులను తీసుకుని రావాలని హెచ్చరించారు. ఈ విషయం విద్యార్థులు ఇంటికి వెళ్లితమ తల్లికి చెప్పారు. ఇదిలా ఉండగా శనివారం ఉదయం పాఠశాల వెళ్తున్నామని ఇద్దరు విద్యార్థులు ఇంట్లో నుంచి బయలుదేరి వెళ్లారు. 11 గంటల సమయంలో వారి తండ్రి రాకేష్ శర్మ ఉపాధ్యాయులతో మాట్లాడడానికి పాఠశాలకు వెళ్లాడు. కాగా ఈ రోజు మీ పిల్లలు ఇక్కడికి రాలేదని ఉపాధ్యయులు తెలపడంతో కంగుతిన్న అతడు వెంటనే ఇంటికి వచ్చి భార్యకు విషయం చెప్పాడు. ఇద్దరు కలిసి చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు వీరి కోసం గాలిస్తున్నారు.

## సిసి రోడ్లతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని దెబ్బతిన్న అంతర్గత రోడ్లకు మరమ్మత్తు పనులు చేయిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జ ంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్, 10వ వార్డు కరింగూడ, 11వ వార్డులోని టీచర్స్ కాలనీలో సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను ఆమె పరిశీలించారు. రూ.6.50 లక్షల నిధులతో ఇక్కడ ఏర్పడ్డ గుంతలను మూసివేసేందుకు సిసి వర్క్ చేపట్టారు. గతంలో డ్రైనేజీ నిర్మాణ కోసం సీసీ తవ్వగా గుంతలు ఏర్పడటంతో మరమ ్మత్తుకు రూ.6.50 లక్షలు కేటాయించి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల శశికళ దేవేందర్, కడుపొల్ల మల్లేశ్, వర్క్ఇన్‌స్పెక్టర్ మారుతీ, నాయకులు గాజుల వీరేందర్‌యాదవ్, దాసరి బాల్‌నర్సింహ్మా, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



చలో నల్గొండ పోస్టర్ విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

## కల్వకుర్తిలో మాజీ ఎమ్మెల్యే గుర్కా సందడి

**ఆమనగల్లు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అగ్రనేత, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ శనివారం కల్వకుర్తి పట్టణంలో సందడి చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన డిసెంబర్ 3 తరువాత గుర్కా జైపాల్‌యాదవ్ నియోజకవర్గంలో కనిపించలేదు. సుధీర్ఘకాలం తరువాత అగ్రనేత కల్వకుర్తి పర్యటనకు విచ్చేయడంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నేతలు పెద్ద ఎత్తున కల్వకుర్తికి చేరుకున్నారు. ఎమ్మెల్యే నివాసంలో జైపాల్‌యాదవ్ పార్టీ ముఖ్య నేతలతో కూలంకషంగా పలు అంశాలపై చర్చించారు. ఎన్నికల ఫలితాలు, కాంగ్రేస్ ప్రభుత్వ పనితీరు వంటి అంశాలను క్యాడర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం నల్లగొండ జిల్లాలో కేసీఆర్ బహిరంగసభను సంబంధించిన ఛలో నల్లగొండ వాల్ పోస్టర్‌ను పార్టీశ్రేణులతో కలిసి ఆవిష్కరించారు.

## నేడు పాలమూరు న్యాయయాత్రకు ఎమ్మెల్యే కసిరెడ్డి

**ఆమనగల్లు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ఏఐసీసీ కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర ఆదివారం షాద్‌నగర్ నియోజకవర్గంలో జరగనున్నది. సంఘీభావం తెలిపేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి యాత్రకు హాజరుకానున్నారు. షాదనగర్ నియోజకవర్గంలోని కొత్తూర్ మండలం సిద్దాపూర్ గ్రామం, నందిగామ మండలాల్లో న్యాయయాత్ర ప్రారంభమవుతుంది. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నేతలు, క్రియాశీలక కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి యాత్రలో పాల్గొనున్నట్లు ప్రకటించారు. యాత్రను జయప్రదం చేసేందుకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీ క్యాడర్ తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటా : లక్ష్మయ్య



మృతురాలి కుటుంబానికి సాయం చేస్తున్న మాజీ సర్పంచ్

**శంషాబాద్ ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** పదవి ఉన్నా లేకున్నా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని పెద్ద గోల్కొండ మాజీ సర్పంచ్ కాముని బాయి లక్ష్మయ్య స్పష్టం చేశారు.పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన సాలె శేఖర్ భార్య చంద్రకళ ఆకస్మాత్తుగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ లక్ష్మయ్య వారి కుటుంబానికి అండగా నిలిచారు.అంత్యక్రియల కోసం తన వంతు సహాయంగా 5వేల రూపాయల సహాయాన్ని అందించారు.అదేవిధంగా ఈ సహాయాన్ని తాను జీవించి ఉన్నంతకాలం గ్రామంలో ఎవరు మరణించిన తనవంతు సహాయంగా 5వేలు అందజేస్తానని ప్రకటించారు.గ్రామస్తులకు తను జీవించి ఉన్నంత వరకు గ్రామస్తులకు తన ద్వారా ఈ సహాయం అందుతునే ఉంటుందని ప్రకటించారు.తను పదవిలో ఉన్నా లేకున్నా భగవంతుడు తనకు అయిషు ఇచ్చినన్ని రోజులు గ్రామస్తులకు సహాయం అందిస్తానని తెలియజేశారు.

## ఆధ్యాత్మిక చింతల అలవర్చుకోవాలి

**కడ్తాల్,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో శనివారం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతినెల రెండవ శనివారం ఆలయంలో నిర్వహించే సత్యనారాయణ స్వామివ్రతం సర్పంచ్ శంకర్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజా ప్రతినిధులను ఆలయ కమిటి సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



చత్రపతి శివాజీ విగ్రహానికి చెక్కును అందజేస్తున్న యాదిరెడ్డి

**షాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొల్లగూడెం యాదిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ చేసి రూ.5లక్షల చెక్కును గ్రామస్థులకు అందజేశాడు. అదేవిధంగా గ్రామానికి చెందిన గొల్లగూడెం విక్రమ్‌రెడ్డి రూ.1లక్ష50వేల చెక్కును అందజేశాడు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వీరుడు, దీరుడు అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన చరిత్రను చదివి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో న్యాయవాధులు మాణిక్యం, ప్రభాకర్, గ్రామస్థులు దయాకర్, విజయ్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**షాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** దేశంలోని మతోన్మా బీజేపీకి వ్యతిరేకంగా ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జగన్‌లు పిలుపునిచ్చారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.... కేంద్ర బీజేపీ కార్పోరేట్ మతతత్వ విధానాలను దిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, వారి వైఫల్యాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రచారం చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంత్సరాలు పూర్తైన రైతాంగం, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. నరేంద్రమోడీ ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు అయినా ఎక్కడ ఉద్యోగాలు కల్పించలేదన్నారు. ఈదేశంలో ధనికులు విపరీతంగా ధనికులు అవుతుంటే పేదవారు కటిక పేదరికంలోకి నెట్టబడుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ షాబాద్ మండల నాయకులు నరసింహా, అంజయ్య, ఇబ్రహీం,శివ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు



దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

## పీఎం విశ్వకర్మయోజనపై అవగాహన కల్పించాలి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పీఎం విశ్వకర్మయోజనపై అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ వై.సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో శనివారం విశ్వకర్మ యోజన సెంటర్‌ను ఎంపీపీ, మాజీ సర్పంచ్ కావేరితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సంప్రదాయ చేతివృత్తిదారులు, హస్తకళాకారులకు శిక్షణ, నైపుణ్యం, ఆర్థిక సహకారం అందించి వారి జీవనప్రమాణాలను మెరుగుపరిచేందుకు వీలు కల్పించే పీఎం విశ్వకర్మ యోజనపై అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. అర్హులు దరఖాస్తు చేసుకునేలా చూడాలని అధికారులను కోరారు. 18 కేటగిరీలకు చెందిన విశ్వకర్మ వృత్తివారు ఈ పథకానికి అర్హులని అన్నారు. పంచాయతీ కార్యదర్శి సునీత, మాజీ సర్పంచ్ వై.కావేరి, నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, అజయ్ యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





స్వయం పరిపాలన దినోత్సవంలో నూతన ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయురాలుగా వ్యవహరిస్తున్న విద్యార్థిని దరువుల సితార

**తలకొండపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జల్ గ్రామంలో గల విజేత హైస్కూల్‌ల్లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విజేత హైస్కూల్‌ల్లో చదివే విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థుల కు విద్యను భోధించారు. ఉదయం నుంచి తమతమ తోటి విద్యార్థు తరగతులకు వెళ్లి సబ్జెక్ట్‌లో బోధించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబ రిచిన వారికి బహుమతులు అందజేశారు. కలెక్టర్‌గా కావ్య, డిప్యూటీ కలెక్టర్‌గా స్ఫూర్తి ఆర్‌జెడిగా నందిని డీఈవోగా వైష్ణవి, జువేరియా బేగం డిప్యూటీ డీఈవోగా, ఎంఈవోగా నందిని, ప్రధానోపాధ్యాయులుగా శ్యామ్ బేగం, ప్రిన్సిపాల్‌గా దీక్షిత, కరస్పాండెంట్‌గా సాయివికాస్‌తోపాటు 45 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కర స్పాండెంట్ తిరుమలేష్, సంతోష్‌కుమార్ కరీమున్నీస బేగం మాధవి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి ఇండ్ల నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్టు సీకులు, సిమెంట్ సాయం



మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో కమటం యాదయ్య తండ్రి జంగయ్య మరియు తోట తిరుపలి తండ్రి ముత్యాలుకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా శనివారం నిరుపేద కుటుంబాలకు ఇండ్ల స్లాబ్ కోసం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు తన ట్రస్టుద్వారా సీకులు సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ కుటుం సభ్యు లు ఉప్పల్ వెంకటేశన్న గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ హైమావతి రమేష్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కళ్యాణ్ కార్ రాజు వార్డు నెంబర్ ఎండి అసత్ నాయకులు జరుపులా కిషన్ ఎండి అశ్రఫ్ పాండురంగయ్య విష్ణు అశోక్ వార్డు నెంబర్లు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం అమలుకు పరిశీలన

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ 10, 16వ వార్డులలో ఏర్పాటు చేసిన గృహలక్ష్మి అర్హు ల ఎంపిక శిబిరాలను మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పరిశీలించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా గృహలక్ష్మి కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం చేసే వారిని, రూ.500 లకు వంట గ్యాస్ అందించేందుకు అధికారులు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి అర్హులను విచారించారు. బాలాజీనగర్ విశ్వకర్మ సంఘంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆమె సందర్శించి ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించాలని సూచించారు. కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే గ్రామస్థులు ఇబ్బందుల పాలవుతారు: సీఐ

**బెజ్జంకి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

ఇథనాల్ కర్మాగారం ఏర్పాటుకు కంపెనీ అన్నిశాఖల నుంచి అనుమతులు పొందినందున కర్మాగారం ఏర్పాటు యథావిధిగా నడుస్తుందని సిద్దిపేట రూరల్ సీఐ ఎం.శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో గుగ్గిళ్ల గ్రామస్తులతో ఇథనాల్ కర్మాగా రం ఏర్పాటుపై సీఐ శ్రీనివాస్, ఎస్ఐ నరేందర్‌రెడ్డిల అధ్వ ర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇథనాల్ కర్మాగారం ఏర్పాటుకు కంపెనీ నిర్వాహకులు అన్నిశాఖల అనుమతులు తీసుకున్నారని గ్రామ స్తులకు అభ్యంతరాలు ఉంటే చట్టపరంగా కంపెనీ అనుమ తులను రద్దు చేస్తూ ఉత్తర్వులను తీసుకొస్తే గ్రామస్తులకు పోలీ సుశాఖ ఖచ్చితంగా సహకరిస్తుందన్నారు. చట్ట విరుద్ధంగా కంపెనీ అస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే గ్రామస్తులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చైనీస్ మీల్‌లో పాల్గొనండి

వాలెంటైన్స్‌డే సమీపిస్తున్న తరుణంలో కోల్‌కత్తా మరియుహైదరాబాద్‌లోని ప్రఖ్యాత చౌమాన్ చైన్‌ఆఫ్ రెస్టారెంట్‌లు తమ ప్రత్యేక మెనూ ఆఫర్‌లతో ప్రేమ సీజన్‌లోకి ప్రవేశించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ వారం జ్ఞాపకాలను విలువైనదిగా చేయండి మీ ప్రియమైన వారిని వారి ఇంటి వద్దే ప్రత్యేకంగా క్యూరేటెడ్ భోజనంతో ఆశ్చ ర్యపర్చండి. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 14న తమ కస్టమర్‌లు తమ ప్రియమైన వారితో అసాధారణమైన ప్రేమ బంధాన్ని జరుపుకోవడానికి ప్రత్యేక ఆఫర్లు తీసుకువచ్చింది.



ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ కాంప్లెక్స్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

## ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ కాంప్లెక్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**కీసర,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ కాంప్లెక్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపాలటీ పరిధిలోని శిల్పనగర్ కాలనీలో ప్రభుత్వ నిధులతో 4.5 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న కాంప్లెక్స్‌ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ పనులను నాణ్యతతో చేయాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్‌కుమార్, కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి, డిఈఈ సుదర్శన్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## 4వ వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న 4వ వార్డు కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్

**కీసర,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులోని అన్ని కాలనీలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ అన్నారు. శనివారం సీసీ రోడ్డు పనులను విఆర్ఆర్ రాజిరెడ్డి సహకారంతో సుమారు 5 లక్షలతో వేసిన సీసీ రోడ్డు పనులను మజీద్ దగ్గర ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కాలనీలోని నెలకొన్న సమస్యలను దశలవారిగా తీరుస్తామన్నారు. అభివృద్ధి పనుల విషయంలో వార్డు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే ఆర్‌జికే కాలనీలో హనుమాన్ దేవాలయాన్ని కూడ నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్ స్కూల్ వ్యవస్థాపకులు మల్లిఖార్జునరెడ్డి, మౌలా క్రిష్ణ, ఇస్మాయిల్. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ పథకానికి దఖాస్తులు చేసుకోవాలి



కీసర గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్

**కీసర,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** విశ్వకర్మ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ ధరఖాస్తు చేసుకోవాలని జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్ అన్నారు. శనివారం కీసర గ్రామ పంచాయతీ ఆవరణలో విశ్వకర్మ పథకానికి సంబంధించి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ విశ్వకర్మ పథకానికి దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతంలోని కళాకారులు, చేతి వృత్తుల వారికి ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఇందులో ముందుగా 18 సంప్రదాయ వృత్తులకు ప్రయోజనాలు అందనున్నాయని తెలిపారు. వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పని చేసేవారు. చెప్పులు కుట్టేవారు, మేసన్. తాపీపని, బుట్టలు, చాపలు, చీపుర్లు, తాళ్ల అల్లెవారు, బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు వేసేవారు, లాండ్రీ, టైలర్, చేపల వలలు, సుత్తి, తాళీలు తయారు చేసేవారు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సత్తిరెడ్డి, ప్రత్యేకాధికారి నందకిషోర్, పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి గంగన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈర్లపల్లి పాలక వర్గానికి సన్మానం



పాలకవర్గాన్ని సన్మానిస్తున్న గ్రామస్తులు

**దౌల్తాబాద్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారంరోజు గ్రామపంచాయితీ పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల పదవికాలం ముగియడంతో గ్రామస్తులు వారిని శాల్వ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సంధ్బంగా పదవికాలం ముగిసిన సర్పంచ్ సాయిలు, ఉప సర్పంచ్ రమాదేవి, వార్డు సభ్యులు మాట్లాడుతూ...ఐదేళ్ల పదవి కాలంలో ప్రజలకు వెన్నుదన్నుగా ఉంటూ, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తూ సేవలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కిషన్, నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మల హక్కుల సాధన కోసం కృషి

**-విశ్వకర్మల సంఘం రాష్ట్ర ఇంచార్జ్ శ్రీనివాసాచారి**

**కొడంగల్,ఫిబ్రవరి 10ప్రభాతవార్త** విశ్వకర్మల హక్కుల సాధన కోసం శ్రీశ్రీ విశ్వకర్మ ఆల్ ఇండియా ఫెడరేషన్ కృషి చేస్తున్నదని కమిటీ రాష్ట్ర ఇంచార్జ్ మాదారం శ్రీనివాసాచారి అన్నారు. శనివారం సంఘం తాలూక అధ్యక్షులు వడ్ల బ్రహ్మాచారి అధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హజరై మాట్లాడారు. విశ్వకర్మల సమస్యలు, వాటికి సంభందించిన హక్కుల గురించి సమావేశంలో చర్చించారు. అనంతరం తాలూకా గౌరవ అధ్యక్షులుగా వడ్ల వెంకట్‌రాములును ఎను న్నుకున్నారు. సమావేశంలో తాలూకా ఇంచార్జ్ వడ్ల రాఘవేంద్రచారీ, నియోజవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల రవీంద్రచారీ, తాలూకా యూత్ ప్రెసిడెంట్ రాజేష్‌చారీ లతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షుల సమక్షంలో కొడంగల్ తాలూకా కమిటీని ఏర్పాటు చేశారు. అలాగే కొడంగల్ మండల అధ్యక్షులుగా దశరథచారీ, దౌల్తాబాద్ మండల అధ్యక్షులుగా వెంకట్‌రాములుచారీ, బొంరాస్‌పేట్ మండల అధ్యక్షులుగా వెంకటేష్‌చారీ, దుద్యాల మండల అధ్యక్షులుగా కాలప్పచారీలను ఎన్నుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర ఇంచార్జ్



సమావేశంలో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

**మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**చేవెళ్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ప్రతిభ గల ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తానని చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు, భాజాపా నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కొండా వెంకటరంగారెడ్డి, కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొండా రంగారెడ్డి తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలను మరువలేనిదన్నారు. ఆయన పేరు మీదుగానే జిల్లా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన రంగారెడ్డిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ... యువతను ప్రోత్సహించడంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అందరికంటే ముందుంటాడని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో టోర్నమెంట్ నిర్వహించడం శుభపరిణామమన్నారు. యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యం

**రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం**

**వికారాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి**



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు శోభారాణి

**పెద్దేముల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుబి మోగించడం ఖాయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జయమ్మ అధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ చెవెళ్ళ పార్లమెంటు రివ్యు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతికి పాల్పడిన ఘనత మాజీ సిఎం కేసిఆర్‌కే దక్కిందని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు మోసానికి గురయ్యారని, అందుకు ఆ పార్టీకి చరమగీతం పాడి ప్రజలు సరైన బుద్ది చెప్పారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారేంటీలను సిఎం రేవంత్ సర్కార్ ఖచ్చితంగా అమలు చేస్తోందని, వాటిలో ఇప్పటికే రెండు అమలు అయ్యాయని గుర్తచేశారు. కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇండ్లు, పావలవడ్డి రుణాలు, ఆరోగ్యశ్రీ, పింఛన్లు తదితర వాటిని అమలు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుఖ శాంతులతో ఉన్నారని, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునితారావు, ఉపాధ్యాక్షురాలు సదాలక్ష్మి, దుర్గారాణి, రాష్ట్ర కోఆర్డినేటర్ నీలం పద్మ చెవెళ్ళ పార్లమెంటు మండల అధ్యక్షురాలు, బ్లాక్, టౌన్ బూత్ కమిటి మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మూర్చవ్యాధితో బాధపడుతున్న ఒక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి శంకర్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ మండలం చిల్లరకోట్ గ్రామానికి చెందిన దప్పు బుగ్గప్ప (49) గత సంవత్సరం కిందట తన భార్య పిల్లలతో ఎలువర్తి గ్రామానికి వచ్చి ఒక వెంచర్లో కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నారు. బుగ్గప్ప గత ఏడాదిగా ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. దానిని మనసులో పెట్టుకుని ఈ నెల 9న గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. చికిత్స కోసం చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి చికిత్స పొందుతూ మరణించాడు. శంకర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తాగిన మైకంలో హత్యాయత్నం

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** గాజులగూడ గ్రామానికి చెందిన పులిమామిడి రాజేందర్ రెడ్డి (30), గుండె దుర్గాప్రసాద్ (30) ఇద్దరు మంచి స్నేహితులు. ఈ నెల 9 సాయంత్రం దాదాపు ఆరు గంటల సమయంలో రాజేందర్ రెడ్డి గుండె దుర్గాప్రసాద్ ఇంటికి వెళ్లి హాస్పిటల్‌కు వెళ్లివద్దామని ఇంటి నుంచి తీసుకెళ్లాడు. తర్వాత వైన్స్‌లో మందు తీసుకుని రాజేందర్‌రెడ్డి తనకు ఇవ్వాల్సిన వెయ్యి బాకీ గురించి దుర్గాప్రసాద్‌ను అడగగా తన వద్ద లేవని, తర్వాత ఇస్తానని చెప్పాడు. అంతలో వారిద్దరి మధ్య వాగ్వాదం పెరిగింది. దీంతో రాజేందర్‌రెడ్డి పక్కనే పడిఉన్న గ్రానైట్ రాయిని తీసుకుని దుర్గాప్రసాద్ తలపైన కొట్టగా అతను అక్కడికక్కడే స్రృహతప్పి పడిపోయాడు. అది గమనించిన గ్రామస్తులు అక్కడికి చేరుకోగా వారిని చూసిన రాజేందర్‌రెడ్డి పొలాల్లోకి పారిపోయాడు. దుర్గాప్రసాద్‌ను చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. దుర్గాప్రసాద్ తల్లి గుండె అంతమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ సరఫరా మెరుగు పరిచేందుకు కృషి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** కాలనీలో విద్యుత్ సరఫరా ను మెరుగు పరిచేందుకు అధికారులతో కలిసి కృషి చేస్తున్నామని మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు పరిధిలోని చందుపట్ల గూడలో శనివారం 100 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. విద్యుత్ ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఇ సతీష్‌కుమార్‌లతో కలిసి ఆమె ట్రాన్స్‌ఫార్మర్‌కు కొబ్బరికాయలు కొట్టి అందుబాటులోకి తెచ్చారు. కాలనీలో ప్రజల డిమాండ్‌కు సరపరా విద్యుత్‌ను అందించేందుకు అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ వార్డుసభ్యులు గడిల రాంచంద్రారెడ్డి, బొక్క జంగారెడ్డి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, బొక్క సుధాకర్‌రెడ్డి, కట్ట నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు బాగు చేయాలని అగ్గనూర్‌లో గ్రామస్తుల ధర్నా

**యాలాల ఫిబ్రవరి 10.ప్రభాతవార్త :** రోడ్డును బాగు చేయాలని యాలాల మండలం అగ్గనూర్ గ్రామంలో శనివారం గ్రామస్తులు ధర్నా చేపట్టారు. గత కొన్ని నెలల క్రితం అగ్గనూర్-బషీరాబాద్ వైపు వెళ్లే బిటి రోడ్డును పునర్నిర్మాణం చేపట్టేందుకు కాంట్రాక్టర్ రోడ్డును తవ్వేశారు. అప్పటి నుంచి అర్థాంతరంగా వదిలేయడంతో దుమ్మూధూలితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఆర్అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో గ్రామస్తులు ధర్నాకు దిగారు. గ్రామ పాఠశాల ముందు రోడ్డుపై బైటాయించి ధర్నా చేశారు. ధర్నాతో సుమారు గంట వరకు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిట్రాఫిక్ స్థంభించింది. రోడ్డును తవ్వి నిర్లక్ష్యంగా వ్యవహారించడంతో విపరీతమైన దుమ్ముదూళితో అనారోగ్య పాలవుతున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో గ్రామ యువకులతో పాటు మాజీ సర్పంచు భీమప్ప తదితరులు పాల్గొన్నారు. ఇదే విషయమై ఆర్అండ్‌బి డీఈ ఈఈకి సమాచారమిచ్చినా స్పందనలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



కూలిపోయిన భవనం రేలింగ్ దృశ్యం

## కూలీన పురాతన భవనం రైలింగ్

**ఎనిమిది ద్విచక్ర వాహనాలు ధ్వంసం**

**శంషాబాద్ ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** శంషాబాద్‌లోని ఓ పురాతనమైన భవనం రేలింగ్ కూలిపోవడంతో హూండా షోరూమ్‌లో ఉన్న 8 వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ సంఘటన శనివారం ఉదయం శంషాబాద్ ఆర్‌జిఐఏ పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగింది. హైదరాబాద్, బెంగళూరు జాతీయ రహదారిపై ఆర్.బిఐఏ పోలీస్ స్టేషన్ పక్కన గణేష్ కాంప్లెక్స్ ఉన్నది. ఆ కాంప్లెక్స్‌లో హూండా ద్విచక్ర వాహనాల షోరూం నిర్వహిస్తున్నారు. కాగా శనివారం ఉదయం దాదాపు 11 గంటల సమయంలో ఆ భవనం రైలింగ్ కూలీ కింద ఉన్న వాహనాలపై పడిపోయింది. ఈ సంఘటనలో షోరూమ్‌కు చెందిన 8 వాహనాలు ధ్వంసం అయ్యాయి. అదృష్టవశాత్తు అక్కడ మనుషులు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కాగా వెంటనే ఆ భవనాన్ని ఖాళీ చేయించాలని మున్సిపల్ అధికారులు సూచించినట్లు ఆర్జిఐఏ ఇన్స్‌పెక్టర్ బాలరాజ్ తెలిపారు. ఆ భవనం నివాసయోగ్యానికి లేనందున వెంటనే ఖాళీ చేయించాలని సూచించినట్లు తెలిపారు.



ప్రమాదంలో ధ్వంసమైన వాహనాల దృశ్యం

## ఓఆర్ఆర్ పక్కన కారు బోల్తా..వ్యక్తి మృతి

**-భార్య పిల్లలకు గాయాలు**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** కారు అదుపుతప్పి బోల్తా పడగా ఓవ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా అతని భార్య పిల్లలకు గాయాలైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం సాయంత్రం 4:30 గంటల సమయంలో ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డు మీదుగా వెళ్తున్న టాటా సఫారి (ఏపీ10-ఎక్యు-9008) కారు అదుపుతప్పి మూసి వంతెన వద్ద బోల్తా పడింది. ఈప్రమాదంలో కారు పదుపుతున్న బాచారం గ్రామానికి చెందిన మోర ఉపేందర్ (37) తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. అతని భార్య కావ్య (33), కూతురు భవ్యశ్రీ (13), కుమారులు మనోజ్ (10), పృథ్వీరాజ్ (4)లకు గాయాలు కాగా అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఘట్‌కేసర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## ఏయూలో ఉత్సాహంగా డేటా డైనమో హ్యాకథాన్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో డేటా డైనమో 24 గంటల హ్యాకథాన్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. టాస్క్ సీఈఓ శ్రీకాంత్‌సిన్హా ముఖ్య అతిథిగా విచ్చేసి హ్యాకథాన్‌ను ప్రారంభించారు. ఏయూ అప్లికేషన్ ఇంజనీరింగ్ ఓరియెంటెడ్ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు ఆయన అభినందించారు. డేటా సైన్స్ రంగంలో నిబద్ధత కల్గిన విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లను అందజేస్తామని ఆయన ఉద్ఘాటించారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో విభిన్న విద్యా నేపథ్యాల నుంచి 78 బృందాల ద్వారా 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హ్యాకథాన్‌లో మొదటి బహుమతి రూ.12,000లు, రెండవ బహుమతి రూ.6,000లు, మూడవ బహుమతి కింద నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ బాలాజీ, అకాడమిక్ ప్రోగ్రామ్ మేనేజర్ పంకజ్‌ముతే, డేటాసైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీదేవి, డీన్లు జి.విష్ణుమూర్తి, కె.సుధీర్‌రెడ్డి, డైరెక్టర్ అనురాగ్, పలు విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ఎస్ఎంఐఈఈఈ మెంటర్ ఇన్వర్సర్ విజయేందర్ ముసిరెడ్డి, సీఎస్ఈ డీన్ జి.విష్ణుమూర్తి, విభాగాధిపతి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. క్లిక్ విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు.

## హుగ్గెల్లి తండాలో సేవాలాల్ క్రికెట్ టోర్నమెంట్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

మండలంలోని హుగ్గెల్లి తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మది నాన్ని పురష్కరించుకుని శనివారం క్రికెట్ టౌర్నమెంట్‌ను ప్రారంభించారు. టౌర్నమెంట్‌లో తలపడనున్న క్రీడాకారులతో కలిసి గిరిజన సంఘం నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వ హించి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో గిరిజన సం ఘం యువ నాయకులు సంజీవ్ పవార్, నాయకులు గోపాల్ బానోత్, ఎంపిటిసి సభ్యులు రాములు, భీమ్‌రావు రాథోడ్, విజయ్ రాథోడ్, దత్తురెడ్డి, నరేష్ చవాన్, సంజు రాథోడ్, ఇస్మాయిల్ శా తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైన సెస్టోబాల్ జాతీయ స్థాయి పోటీలు

**అమీన్‌పూర్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:**

4వ సెస్టోబాల్ ఫెడరేషన్ కప్ 2024 అమీన్‌పనూర్‌లోని సూ ర్య ది గ్లోబల్ స్కూల్‌లో శనివారం ప్రారంభమయ్యాయి. పాఠ శాల సీనియర్ ప్రిన్సిపాల్, ట్రస్టీ లక్ష్మీ ధరిత్రి, ఇండియా సెస్టో బాల్ సెక్రటరీ మహమ్మద్ అఖిబ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులకు చదువులతో పాటు క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం చేకూరుతుందన్నారు. రెండు రోజుల పాటు జరిగే సెస్టోబాల్ ఫెడరేషన్ కప్ 2024లో దేశంలోని 14 రాష్ట్రాల నుండి 10 పరుషుల జట్లు, 8 మహిళల జట్లు పోటీ పడుతున్నట్లు తెలిపా రు. కాగా 300 క్రీడాకారులకు పాఠశాలలో భోజన వసతి సౌక ర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలంగాఫ సెస్టోబాల్ అధ్యక్ష, కార్య దర్శులు జక్కుల దామోదర్‌రావు, ఒదేలు యాదవ్‌లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సెస్టోబాల్ రాష్ట్ర ఉపాధ్య క్షులు మాదడి విరాట్, అధిక జయపాల్‌రెడ్డి, ఎడపల్లి అనిల్, చంద్రశేఖర్, తెలంగాణ రిఫరీ బోర్డు చైర్మన్ సత్యనారాయణలు పాల్గొన్నారు. ఆదివారం జరిగే ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## ఆటో డ్రైవర్లతో రాజకీయం మానుకోవాలి

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి**

**బెజ్జంకి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆటో డ్రైవర్లను వాడుకొని చేసే నీచ రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి అన్నారు. శనివారం అయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహి ళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని అంతేకానీ ఆటో డ్రైవర్ల జీవితాలను రోడ్డున పడేసేందుకు కాదని బిఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో ఎంత మంది ఆటో డ్రైవర్లను అదుకున్నారో తెలుపాలన్నారు. గతంలో అర్టీసి బెజ్జంకి మండలానికి కరీంనగర్ నుంచి 12 సిటీ బస్సులను నడుపుతున్న సమయంలో ఆటో డ్రైవర్లు అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేస్తుంటే ఎమి పట్టనట్లు వారిని పట్టించుకోకుండా దాట వేసిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఆటో డ్రైవర్లపై కపట ప్రేమను ప్రదర్శించ డం సరికాదన్నారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి ప్రభుత్వానికి మ చ్చ తేవాలనే నీచ అలోచన మానుకోవాలని హితువు పలికారు.